## ఎస్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన తేదీ.04-08-2024.

## ఎస్.టి.ఆర్.జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ నేరాలపై బృహత్తర ప్రణాళిక.

## సైబర్ కమాండోల ఏర్పాటు మరియు అవగాహన కార్యక్రమం.

సమాజంలో వివిధ రకాల సైబర్ నేరాలు జరుగుతూ ఉంటాయి, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మరియు సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్., పర్యవేక్షణలో సైబర్ క్రైమ్ ఏ.సి.పి. తేజేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పోలీస్ సిబ్బందిని మరియు మహిళా పోలీసులను సైబర్ కమాండోలుగా ఏర్పాటు చేయడం జరిగింది. వీరికి ఈ రోజు కమాండ్ కంట్రోల్ నందు కమిషనర్ గారు సైబర్ కమాండోలకు వారు చేయు విధి విధానాలపై అవగాహన కల్పిచడం జరిగింది.

ఈ నేపథ్యంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... ఎస్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో సైబర్ నేరాలపై ప్రజలలోభారీ ఎత్తున అవగాహన కల్పించి ప్రజలలో చైతన్యం తీసుకు వచ్చేందుకు వినూత్న పద్ధతిలో ముందుకు పోవడానికి ఈ సైబర్ కమాండోలను ఏర్పాటు చేసినట్లు, ఇప్పటికే కమీషనరేట్ పరిధిలో అన్ని కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించి వారిలో ఆసక్తి కలిగిన వారిని సైబర్ సోల్జర్స్ గా నమోదు చేసుకోవడం జరిగిందని, వారు వారి ఏరియాలోని ప్రజలకు సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతాయి, సైబర్ నేరానికి గురికాకుండా ఉండాలంటే ఏ ఏ జాగత్తలు తీసుకోవాలి? నేరం జరిగిన పక్షంలో ఏ విధంగా 1930 కు ఫిర్యాదు చెయ్యాలి? ఫిర్యాదు సమయంలో దర్యాప్తు అధికారులకి సమర్పించాల్సిన ఆధారాలు ఏమిటి వాటిని ఎలా సేకరించాలి? మొదలగు విషయాలపై ప్రజలను చైతన్య పరిచి వారిని సైబర్ సిటిజన్స్ గా మార్చడం చేస్తారని, ప్రతి సైబర్ కమాండోకు 10-15 మంది వరకు సైబర్ సోల్జర్స్ ను ఇవ్వడం జరుగుతుందని, మీరు ఆయా సైబర్ సోల్జర్స్ కు గైడ్ చేస్తూ వారు ఎక్కువమంది ప్రజలను సైబర్ సిటిజన్లుగా మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎస్.టి.ఆర్.పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలందరిని సైబర్ సిటిజన్స్ గా మార్చడం లక్ష్యంగా చేసుకుని విధులు నిర్వహించాలని తెలియజేశారు.

గంజాయి రవాణా, మహిళలు మరియు చిన్నపిల్ల భద్రత మరియు సైబర్ నేరాలు మూడు ప్రభుత్వం యొక్క లక్ష్యం అని, ఈ క్రమంలో ఇప్పటికే గంజాయి రవాణాపై నిఘా ఏర్పాటు చేసి పలు కీలక వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగిందని, అదేవిధంగా సైబర్ నేరాలను

తగ్గించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నేపథ్యంలో **10.08.2024** తేదిన రాష్ట్ర హోంమినిస్టర్ శ్రీమతి వి.వనిత గారు మరియు రాష్ట్ర డి.జి.పి. శ్రీ సి.హెచ్.ద్వారకాతిరుమల రావు గార్ల ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం నుండి బెంజ్ సర్కిల్ వరకు సైబర్ కమాండోలు మరియు సైబర్ సోల్జర్స్ లతో భారి ఎత్తున వాక్తాన్ నిర్వహించి బెంజ్ సర్కిల్ వద్ద మనవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయడం జరుగుతుందని, దీనిపై రాష్ట్ర హోంమినిస్టర్ శ్రీమతి వి.వనిత గారు మరియు రాష్ట్ర డి.జి.పి. శ్రీ సి.హెచ్.ద్వారకాతిరుమల రావు గార్లు లాంచనంగా పోస్టర్లను ఆవిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ క్రమంలో సైబర్ కమాండోలకు సైబర్ నేరాలు అనేవి ఆన్ లైన్ లో గేమ్స్ , ఆన్ లైన్ లోన్స్ ,**QR** కోడ్ స్కాన్ చేయడం, పార్ట్ టైం జాబ్స్ అంటూ వ్హాట్స్ యాప్ ద్వారా, ఫేస్ బుక్, **INSTAGRAM**, ట్విట్టర్, టెలిగ్రాం మొదలైన యాప్ ల ద్వారా ఫేక్ ఐ.డి.లు, మెసేజ్ రూపంలో వచ్చే లింకులు, బ్యాంక్ **KYC** అప్ డేట్, **OLX** ద్వారా ఆర్మీ అధికారులము అని చెప్పి తక్కువ రేట్ కు వస్తువులు అమ్ముతున్నట్లు చూపించడం ద్వారా, డిల్లీ, ముంబాయి పోలీసులము అని చెప్పి తప్పుడు కాల్స్ చేయడం ద్వారా, కస్టమర్ కేర్ ద్వారా వచ్చే కాల్స్ మరియు మెసేజ్ ల ద్వారా ఏ విధంగా సైబర్ నేరాల భారిన పడతారు అనే విషయాలపై పూర్తిగా అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చిన్న చిన్న వీడియోల రూపంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించి ప్రతి ఒక్కరికి కూలంకుషంగా వివరించి అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ గారితోపాటు, సైబర్ క్రైమ్ ఏ.సి.పి. తేజేశ్వరరావు, సౌత్ ఏ.సి.పి. రత్నరాజు, ఇన్స్పెక్టర్లు ఎ. శివాజీ, పి.శ్రీను, శ్రీనివాసరావు మరియు **200** మంది సైబర్ కమాండోలు పాల్గొన్నారు.